# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

సోమవారం 27.07.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## మూడో టీ20లోనూ భారత్ విజయం

### జింబాబ్వేపై సిరీస్ క్లీన్‌స్వీప్

జింబాబ్వేపై మూడు టీ20ల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. హరారే వేదికగా జింబాబ్వేతో జరిగిన మూడో టీ20లో టీమిం డియా 35 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్ నాయక త్వంలో భారత్ తొలి టీ20 సిరీస్ విజయం ఇదే కావడం విశేషం. కాగా 193 పరుగుల విజయం లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే ఇన్నింగ్స్ ముగిసేవరకు 7 వికెట్లు కోల్పోయి 157 పరుగులకే పరిమితమైంది. జిం బాబ్వే బ్యాటర్లలో ర్యాన్ బర్ల్(54) హాఫ్ సెంచరీతో పోరాడినా ఫలితం లేదు. వెస్లీ(28), బెన్ కర్రన్(20) పర్వా లేదనిపించారు. మిగతా బ్యాటర్లంతా విఫల మయ్యారు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 3, యశ్‌ఠాకూర్ 2, అశోక్ శర్మ, రవి బిష్ణోయ్ తలొక వికెట్ పడగొట్టారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన టీమిండియా.. 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్య వంశీ(81) హాఫ్ సెంచరీతో చెలరేగాడు.

# సెమీకండక్టర్ మిషన్-2.0లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రపంచ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులపై రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పెట్టుబడులు పెట్టడం వల్లే ఈ స్థాయి అభివృద్ధి సాధ్యమైంది

- చిప్ డిజైన్, జీసీసీలకు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్
- తెలంగాణ ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

వివరాలు... 3లో..



భారత్‌ను ప్రపంచ సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్‌ఎం)- 2.0 లో తెలంగాణాకు ప్రాధాన్యతనివ్వాల ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహా రాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే అగ్రగామి సెమీకండక్టర్ చిప్ డిజైన్ కేంద్రంగా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీలు) ప్రధాన నిలయంగా హైదరాబాద్ ఎదిగిందని ఆయన వెల్లడిం చారు. మలి దశ సెమీకండక్టర్ తయారీ పెట్టుబడులకు తెలంగాణాను సహజ ఎంపికగా గుర్తించాలని ఆయన అన్నారు. బెంగళూరులో ఒక జాతీయ ఛానల్ నిర్వహించిన "రైజింగ్ భారత్ సమ్మిట్ - సౌత్ ఎడిషన్"ఛర్చాగోష్టిలో రాష్ట్రం ఒక ఆకర్షణీయమైన పెట్టుడుల కేంద్రంగా అభివృద్ధిన చెందిన తీరును వివరించారు.

ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సమృద్ధిగా లభించే నిపుణులైన మానవ వనరులు, పెట్టుబడిదారులకు అనుకూల మైన విధానాలు, అత్యుత్తమ వ్యాపార సౌలభ్యం కారణంగానే హైదరాబాద్ జీసీసీలకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందని శ్రీధర్‌బాబు చెప్పారు. వేగంగా విస్తరిస్తున్న జీసీసీ వ్యవస్థ, అత్యున్నత సాంకేతిక పరిశ్రమలు, అధునాతన తయారీ రంగాలకు ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యాన్నితెలంగాణ ప్రతిబిం బిస్తోందని పేర్కొన్నారు.ప్రపంచంలోని ప్రముఖ సెమీ కండక్టర్ డిజైన్ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిం దని, దేశంలోనే అత్యం త బలమైన చిప్ డిజైన్ ఎకోసిస్టం తెలం గాణలో ఏర్పడిందని మంత్రి వివరిం చారు. సెమీ కండక్టర్ డిజైన్, కృత్రిమ మేధ (ఏఐ), సైబర్ భద్రత, అధునా తన ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వేలాది మంది అత్యున్నత నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు పనిచేస్తుండటంతో ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా ఎదగ డానికి అవసరమైన బలమైన పునాది రాష్ట్రంలో ఇప్పటికే ఏర్పడిందన్నారు."చిప్ డిజైన్ రంగంలో తెలంగాణ ఇప్పటికే ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమకు దిశా నిర్దేశం చేస్తోంది. ఈ బలాన్ని గుర్తించి సెమీకండక్టర్ మిషన్--2.0లో తెలంగా ణకు తగిన ప్రాధాన్యం ఇచ్చి చిప్ తయా రీ పెట్టుబడులను ఆకర్షించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలి" అని శ్రీధర్‌బాబు కోరారు.

### కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా

## ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం

- నాపై నమ్మకం ఉంచిన ప్రధానికి కృతజ్ఞతలు
- వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నా



**ఢిల్లీ:** కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా సీనియర్ నేత ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో 36 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనలతో ఉద్రిక్త తలు నెలకొన్నాయి.ఈ పరిస్థితుల దృష్ట్యా తాను ప్రధాని నరేంద్ర మోదీకి రాజీనామా సమర్పించినట్లు ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ కీలక శాఖను అప్పగించారు. నేడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. 'కేంద్ర విద్యా శాఖ మంత్రిగా ఈరోజు బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను' అని పేర్కొన్నారు.కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవ హారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. 2024 ఎన్ని కల అనంతరం వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖలను నిర్వహించారు.

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్.. మళ్లీ అగ్రస్థానంలో భారత్




6

# యువకులే ఈ దేశ భవిష్యత్

- దేశ యువత తమ సత్తా చూపించారు
- ప్రధాని మోదీని వారు ఓడించారు



3లో..

యువకులు 21 ఏళ్లకే చట్టసభలకు వచ్చేలా చట్టంలో మార్పులు తీసుకురావాలి

శాసన మండలితోపాటు రాజ్యసభకు 25 ఏళ్లు ఉండేలా చట్ట సవరణ చేయాలి

ఆగస్టులో తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తాం

వీటి వేదికగా చట్టసభలకు పోటీ చేసే వయస్సును కుదించే అంశంపై చర్చిస్తాం

అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి బిల్లు పంపిస్తాం

సీబీఎస్‌ఈ , నీట్ పరీక్షలనిర్వహణలో కేంద్రం విఫలం

ప్రతిపక్షాలు చెప్పింది వినడం కూడా అలవాటు చేసుకోవాలి

పీఎంకు సీఎం రేవంత్ సూచన

దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పోరాటం మొదలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశం మారుతోంది.. ప్రతిపక్షాలు చెప్పింది వినడం కూడా అలవాటు చేసుకోవాలని ప్రధాని మోదీకి ఆయన హితవు పలికారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీలో నరేంద్ర మోదీ, భారత ప్రభుత్వం ఓడిపోయిందని చెప్పారు. ప్రధాని మోదీకి ఈ ఓటమి మొదటిది కాదని.. రెండోదని గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌కు తాకట్టుపెట్టే నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం మోదీ చేశారని విమర్శించారు.ఈ చట్టాలు వాపస్ తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని గతంలో రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని అన్నారు. రైతుల పోరాటంతో ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుని రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. ఇలా ప్రధాని మోదీని రైతులు మొదటిసారి ఓడించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ కొంచెమైనా గుణపాఠం నేర్చుకుని ఉంటారని తామంతా భావించామని అన్నారు. తద్వారా పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తారని అనుకున్నామన్నారు.

### రామగుండం తబితా ఆశ్రమంలో

# అంగరంగ వైభవంగా గోరింటాకు వేడుకలు

**వాస్తవం : రామగుండం, జులై,26**

పెద్దపల్లి జిల్లా రామగుండం తబితా ఆశ్రమంలో అదివారం రోజున తబితా ఆశ్రమంలో ఆడపిల్లలందరికి మహిళా మనుల ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహణలో వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక మహిళలు మరియు శ్రీ సీతారామ సేవ సమితి ఆధ్వర్యంలో గోలివాడ చంద్ర కళ ముఖ్యతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆషాడం మాసం పురస్కరించుకొని గోరింటాకు సంబరాలు ఆశ్రమ పిల్లలతో కలిసి చాలా ఆనందంగా జరుపుకో వడం ఆనందకరమని గోరింటాకు పెట్టు కోవడం వల్ల చర్మ వ్యాధులను అరికడుతుందని శరీరంలో వేడిని తగ్గిస్తుందని అందాన్ని పెంపొందిస్తుందని తలకు పెట్టుకుంటే చుండ్రు నివారణ కూడా ఉప యోగపడుతుందని అన్నారు. కృత్రిమంగా దుకాణాల్లో దొరికే కోన్లను వాడకుండా ప్రకృతి అందించిన సహజసిద్ధమైన గోరింటాకు వాడడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని, గోరింటాకు అమ్మవారి స్వరూ పము అని మన సంస్కృతి, సంప్రదా యంలో గోరింటాకు ఆషాడం మాసంలో పెట్టుకోవడం ఒక ఆనవాయితీగా తర తరాల నుండి వస్తుందన్నారు. అనంతరం పిల్లలందరికి రుచికరమైన భోజనాలు వడ్డి ంచామని



తెలిపారు. ఇంకా కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తబితా నిర్వాహకులు విమల, విరెందర్, లేనిన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో చెన్నూర్ పట్టణ పోలీసుల ముమ్మర తనిఖీలు

### అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

ఈరోజు రామగుండం సీపీ , మంచిర్యాల డీసీపీ మరియు ఏసీపీ జైపూర్ ఆదేశానుసరం చెన్నూర్ మండలం తుర్కపల్లి గ్రామం నందు సాయంత్రం చెన్నూర్ పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా గ్రామం నందు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టడం జరిగింది, సరైన పత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని 20 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు సీజ్ చేయడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ పట్టణ సీఐ బన్సీలాల్ గ్రామస్థులకు అవగాహనా కల్పిస్తూ గుడుంబా ను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు తీర్మానించుకొని గుడుంబానీ అరికట్టుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రతిఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని, మాదక ద్రవ్యాలకు బానిసై విలువైన జీవితం పాడుచేసుకోవద్దని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరాదని తెలియజేశారు. గంజాయి త్రాగి మద్యం సేవించి రాత్రి సమయాలలో సంచరించేవారి సమాచారం తెలియజేయాలనీ ప్రజలను కోరారు. అదే విధంగా క్షనీకావేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఏ సమస్యకు అయిన పరిష్కారం ఉంటుందని ఆదిశగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శ్యామ్ పటేల్, స్పెషల్ పోలీస్ మరియు చెన్నూర్ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ సమగ్రతకు విఘాతం కలిగించే కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

**గీసుగొండ బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో నాయకుల పిలుపు**

**క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలి**

**డాక్టర్ సంద్ర మధు**

**వాస్తవం, జూలై 26 జనోదయ:**

దేశ సమగ్రత, భద్రతకు విఘాతం కలిగించే కుట్రలను ప్రజలు అప్రమత్తంగా తిప్పికొట్టాలని బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం గీసుగొండలో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సాధిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. దేశ ప్రగతిని చూసి జీర్ణించుకోలేని కొన్ని ప్రతిపక్ష పార్టీలు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతూ దేశ సమగ్రతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల ఉద్యమాలను కొందరు విచ్ఛిన్నకర శక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వేదికగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులను ప్రజలు గుర్తించి అప్రమత్తంగా ఉండాలని, దేశ ఏకత్వం, సమగ్రత పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సంద్ర మధు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి



ఇంటికి చేరవేయాలని కోరారు. ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ విజయాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యకర్తల కృషి, ప్రజల ఆశీర్వాదంతో రానున్న ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి, జాతీయత, ధర్మ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కూతు రు రాజు, మండల ప్రధాన కార్యదర్శులు సల్ల రాజు, కందికొండ ప్రదీప్, మండల కార్యదర్శి మర్రి కుమార్, మన్ కీ బాత్ కో-కన్వీనర్ సల్ల శ్రావణ్, నాయకులు యుగేందర్, వినయ్, కోట ఏలియా, కంబాల రాజు, ఐలోని నరేందర్, రాయ రాకుల శ్రావణ్, కాందారి మురళి, దూడే దిలీప్, గౌతమి, లత పాల్గొన్నారు.

# పల్లెల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలి



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

మూగజీవులను విద్యుత్ ప్రమాదాల నుంచి కాపాడాలి. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్ గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలను నివారించి, రైతుల జీవనాధారమైన మూగజీవులను విద్యుత్ షాక్‌ల నుంచి కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోటపల్లి మండల కాం గ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్ విద్యుత్ అధికారులను కోరారు. కోట పల్లి మండలం ఆలుగామ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై రొయ్యలపల్లి, ఆలుగామ, సిర్స గ్రామాలకు చెందిన పశువులు మృతి చెందడం బాధాకరమన్నారు. రైతులకు పశువులే ప్రధాన జీవనాధారమని, వాటిని కోల్పోవడం వల్ల రైతు కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి తీసుకెళ్తామని సజన్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆలుగామ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో విద్యుత్ అధికారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేసి, ప్రమాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు, మూగజీవుల పట్ల సజన్ కుమార్ చూపుతున్న శ్రద్ధను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దుర్గం బ్రహ్మయ్య, సెక్రటరీ పల్లె సత్తయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**శాకాంబరి అవతారంలో అమ్మవారు**

**-ఘనంగా గంగాధర క్షేత్రంలో**

## ఆషాడమాస వేడుకలు



**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శాకాంబరి అవతారంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తులు ఆలయంలోకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో, వివిధ రకాల పండ్లతో, అమ్మవారి అలంకరణ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ వ్యవస్థాపకులు, ప్రముఖ పురోహితులు, మూగు నాగరాజు శర్మ, నరసయ్య పంతులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**

**సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య**

**వాస్తవం : గోదావరిఖని**



మునిసిపల్ అవినీతి అధికారులపై చర్యలు తీసుకో వాలని ఖాళీ పోస్టు లను వెంటనే భర్తీ చెయ్యాలని, మా స్టర్ ప్లాన్ ప్రకటించిన తర్వాతే కూల్చివేతలు అమలు చెయ్యాలని సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య డి మాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి జరగాలంటే మున్సిపల్ అధికారుల పాత్ర అ త్యంత కీలకమని, కానీ కార్యాలయంలో అనేక కాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడం దారుణమని అన్నారు. కా ర్పొరేషన్‌లో 50 డివిజన్లకు గాను శాంక్షన్ అయిన పో స్టులు 257 ఉండగా నేడు 60 డివిజన్‌లకు కేవలం 113 మంది మాత్రమే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇంకా 144 పోస్టులు ఖాళీగానే ఉన్న వీటిని పూర్తి చే ద్దాం అనే చిత్తశుద్ధి ఇటు పాలకుల గాని అటు జిల్లా కలెక్టర్‌కి లేకపోవడం దారుణమైన చర్య అని అన్నారు. రామగుండం కార్పొరేషన్ లో అత్యంత కీలకమైన ఇంజనీరింగ్ విభాగంలో సూపరిండెంట్ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లేకపోవడంతో డిఈలు ముగ్గురికి కేవలం ఇద్దరే పనిచేస్తున్నారని వివరించారు.ఆ ఇద్దరిలో ఒకరికి ఎస్ ఈ (ఎఫ్ ఏ సి)ఇవ్వడం వల్ల ఒకరిపైనే పూర్తి పని భారం పడుతుందని అన్నారు. డివిజన్లకు ఫీల్డ్ వర్క్ వెళ్లాల్సిన మున్సిపల్ ఏఈలు ఏడుగురికి గాను కేవలం నలుగురే ఉండడం వల్ల కనీసం కార్పొరేటర్లు వాళ్ల యొక్క డివిజన్లో పనులు ఎస్టిమేట్ చేయించుకోవడానికి పిలిస్తే కనీసం టైం ఇవ్వలేని ప్రస్తుతం ఉన్నాయన్నారు. ఏఈల మీద పని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం కార్పొరేషన్ సుందరంగా ఉండాలంటే టౌన్ ప్లానింగ్ విభాగం ఎంతో కీలకమని కానీ టౌన్ ప్లానింగ్ ఏసీపీలు ఇద్దరు ఉండాల్సిన దగ్గర ఒక్కరే ఉన్నారన్నారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, మడికొండ ఓదమ్మ ఆసాల రమ శనిగరపు చంద్రశేఖర్ , సిరిసిల్ల మల్లేష్, కౌన్సిల్ సభ్యులు రాణవేణి సుధీర్ కుమార్ ,ఆశాల నవీన్ , సాదుల శివ, అబ్దుల్ కరీం , తిరుమల నాయకులు పోతరాజు నాగరాజు , అనూప్ సాయి ,మసూద్ పాల్గొన్నారు.

# ఇంటింటికి చెత్తబుట్టల పంపిణీ

**వార్డు సభ్యులు సాధు సత్యనారాయణ**



**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ ఆదివారం తన సొంత ఖర్చులతో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఆరుబయట చెత్తను పడవేయకూడదని తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా బుట్టలల్లో వేసుకొని గ్రామపంచాయతీ చెత్త బండి వచ్చినప్పుడు అందులో వేయాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సలీమ్,రత్నమాల పంచాయతీ సెక్రటరీ ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

# సోమారం పేట గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని సోమవారం పేట గ్రామంలో ఆది వారం రోజున గ్రామ సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు తీయుట జరిగింది. సోమారంపేట గ్రామంలో పోచమ్మ బోనాలు అన్ని కుల సంఘంలా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆదివారం కావడంతో చాలా మంది గ్రామములో ఉన్న వారి వారి బంధువుల రాక తో గ్రామములో చాలా పండుగ వాతావరణంతో పాటు సంతోషంగా ఉందని పలువురు కులస్తులు వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామములో పోచమ్మ బోనాలు తీయుట ఆనందంగా ఉందని మాకు వర్షాలు సకాలంలో కురవాలని పాడిపంటలు పండాలని అందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పోచమ్మ దేవతను కోరుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీలు ఉట్కూరు వెంకటరమణ రెడ్డి.వడ్డే శ్రీని వాస్ రెడ్డి. ఏ ఎం సి డైరెక్టర్ సురేందర్



రెడ్డి.మాజీ సర్పంచ్ కసం శ్రీనివాస్ రెడ్డి. ఉప సర్పంచ్ పంచాయతీ పాలక వర్గంతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులే ఈ దేశ భవిష్యత్

- దేశ యువత తమ సత్తా చూపించారు
- ప్రధాని మోదీని వారు ఓడించారు



యువకులు 21 ఏళ్లకే చట్టసభలకు వచ్చేలా చట్టంలో మార్పులు తీసుకురావాలి

శాసన మండలితోపాటు రాజ్యసభకు 25 ఏళ్లు ఉండేలా చట్ట సవరణ చేయాలి

ఆగస్టులో తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తాం

వీటి వేదికగా చట్టసభలకు పోటీ చేసే వయస్సును కుదించే అంశంపై చర్చిస్తాం

అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి బిల్లు పంపిస్తాం

సీబీఎస్ఈ , నీట్ పరీక్షలనిర్వహణలో కేంద్రం విఫలం

ప్రతిపక్షాలు చెప్పింది వినడం కూడా అలవాటు చేసుకోవాలి

పీఎంకు సీఎం రేవంత్ సూచన

దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పోరాటం మొదలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశం మారుతోంది.. ప్రతిపక్షాలు చెప్పింది వినడం కూడా అలవాటు చేసుకోవాలని ప్రధాని మోదీకి ఆయన హితవు పలికారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీలో నరేంద్ర మోదీ, భారత ప్రభుత్వం ఓడిపోయిందని చెప్పారు. ప్రధాని మోదీకి ఈ ఓటమి మొదటిది కాదని.. రెండోదని గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌కు తాకట్టుపెట్టే నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం మోదీ చేశారని విమర్శించారు.ఈ చట్టాలు వాపస్ తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని గతంలో రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని అన్నారు. రైతుల పోరాటంతో ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుని రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. ఇలా ప్రధాని మోదీని రైతులు మొదటిసారి ఓడించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ కొంచెమైనా గుణపాఠం నేర్చుకుని ఉంటారని తామంతా భావించామని అన్నారు. తద్వారా పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తారని అనుకున్నామన్నారు.

**అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శాసన మం డలి (కౌన్సిల్)తోపాటు రాజ్యసభకు 25 ఏళ్లు ఉండేలా చట్ట సవరణ చేయాలని స్పష్టం చేశారు. ఆగస్టులో తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి ఉమ్మడి సమా వేశాలు నిర్వహిస్తామని అన్నారు. వీటి వేదికగా చట్టసభలకు పోటీ చేసే వయ స్సును కుదించే అంశంపై చర్చిస్తామ న్నారు. దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి బిల్లు పంపిస్తామని తెలిపారు.**

**హైదరాబాద్, జులై 26**

దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పోరాటం మొదలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశం మారుతోంది.. ప్రతిపక్షాలు చెప్పింది వినడం కూడా అలవాటు చేసుకోవాలని ప్రధాని మోదీకి ఆయన హితవు పలికారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీలో నరేంద్ర మోదీ, భారత ప్రభుత్వం ఓడిపోయిందని చెప్పారు. ప్రధాని మోదీకి ఈ ఓటమి మొదటిది కాదని.. రెండోదని గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌కు తాకట్టుపెట్టే నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం మోదీ చేశారని విమర్శించారు.ఈ చట్టాలు వాపస్ తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని గతంలో రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని అన్నారు. రైతుల పోరాటంతో ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుని రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. ఇలా ప్రధాని మోదీని రైతులు మొదటిసారి ఓడించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ కొంచెమైనా గుణపాఠం నేర్చుకుని ఉంటారని తామంతా భావించామని అన్నారు. తద్వారా పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తారని అనుకున్నామన్నారు. సీబీఎస్ఈ , నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం విఫలమైందని తెలంగాణ సీఎం విమర్శించారు. ఈ అంశంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని.. పేపర్ లీక్ దోషులను జైలుకు పంపాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కోరితే వినలేదని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే సీబీఐ, ఈడీ చేత బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ దేశ యువత తమ సత్తా చూపించారని హర్షం వ్యక్తం చేశారు. దీంతో ప్రధాని మోదీని వారు ఓడించారని వివరించారు. యువ శక్తి దెబ్బకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. దీంతో ఆయన రాజీనామా డిమాండ్ నెరవేరిందని తెలిపారు. కానీ మూడు డిమాండ్లు ఇంకా మిగిలే ఉన్నాయని గుర్తు చేశారు. యువత లేకుండా మీరు చెప్పే సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ సాధ్యం కాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో యువకుల ప్రాధాన్యం ఎందుకు లేదని ఈ సందర్భంగా ప్రధాని మోదీని ఆయన సూటిగా ప్రశ్నించారు. యువకులు సడక్ వదిలి, సంసద్ (పార్లమెంట్)కు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. యువకులు 21 ఏళ్లకే చట్టసభలకు వచ్చేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయనకు సీఎం రేవంత్ సూచించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 61వ రాజ్యాంగ సవరణ ద్వారా18 ఏళ్లకే ఓటు వేసే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్థానిక సంస్థల్లో పోటీ అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించారని వివరించారు.అలాగే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శాసన మండలి (కౌన్సిల్)తోపాటు రాజ్యసభకు 25 ఏళ్లు ఉండేలా చట్ట సవరణ చేయాలని స్పష్టం చేశారు. ఆగస్టులో తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. వీటి వేదికగా చట్టసభలకు పోటీ చేసే వయస్సును కుదించే అంశంపై చర్చిస్తామన్నారు. దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి బిల్లు పంపిస్తామని తెలిపారు. చట్టాలు రూపొందించడంలో, వాటిని అమలు చేయడంలో యువకుల పాత్ర ఉండాలని సీఎం స్పష్టం చేశారు.

# సెమీకండక్టర్ మిషన్-2.0లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలి

**సెమీకండక్టర్ మిషన్- 2.0లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**చిప్ డిజైన్, జీసీసీలకు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్**

**మంత్రి శ్రీధర్‌బాబు**



**బెంగళూరు, జులై 26:**

భారత్‌ను ప్రపంచ సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం)- 2.0 లో తెలంగాణాకు ప్రాధాన్యతనివ్వాల ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే అగ్రగామి సెమీకండక్టర్ చిప్ డిజైన్ కేంద్రంగా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీలు) ప్రధాన నిలయంగా హైదరాబాద్ ఎదిగిందని ఆయన వెల్లడించారు. మలి దశ సెమీకండక్టర్ తయారీ పెట్టుబడులకు తెలంగాణాను సహజ ఎంపికగా గుర్తించాలని ఆయన అన్నారు. బెంగళూరులో ఒక జాతీయ ఛానల్ నిర్వహించిన "రైజింగ్ భారత్ సమ్మిట్ - సౌత్ ఎడిషన్"ఛర్చాగోష్టిలో రాష్ట్రం ఒక ఆకర్షణీయమైన పెట్టుడుల కేంద్రంగా అభివృద్ధిన చెందిన తీరును వివరించారు. దక్షిణ భారత్ లో ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, సాంకేతికాభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై చర్చించేందుకు రాజకీయ నాయకులు, విధాన రూపకర్తలు, పారిశ్రామిక నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సమృద్ధిగా లభించే నిపుణులైన మానవ వనరులు, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, అత్యుత్తమ వ్యాపార సౌలభ్యం కారణంగానే హైదరాబాద్ జీసీసీలకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందని శ్రీధర్‌బాబు చెప్పారు. వేగంగా విస్తరిస్తున్న జీసీసీ వ్యవస్థ, అత్యున్నత సాంకేతిక పరిశ్రమలు, అధునాతన తయారీ రంగాలకు ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యాన్నితెలంగాణ ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.ప్రపంచంలోని ప్రముఖ సెమీకండక్టర్ డిజైన్ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని, దేశంలోనే అత్యంత బలమైన చిప్ డిజైన్ ఎకోసిస్టం తెలంగాణలో ఏర్పడిందని మంత్రి వివరించారు. సెమీకండక్టర్ డిజైన్, కృత్రిమ మేధ (ఏఐ), సైబర్ భద్రత, అధునాతన ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వేలాది మంది అత్యున్నత నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు పనిచేస్తుండటంతో ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా ఎదగడానికి అవసరమైన బలమైన పునాది రాష్ట్రంలో ఇప్పటికే ఏర్పడిందన్నారు."చిప్ డిజైన్ రంగంలో తెలంగాణ ఇప్పటికే ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమకు దిశానిర్దేశం చేస్తోంది. ఈ బలాన్ని గుర్తించి సెమీకండక్టర్ మిషన్--2.0లో తెలంగాణకు తగిన ప్రాధాన్యం ఇచ్చి చిప్ తయారీ పెట్టుబడులను ఆకర్షించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలి" అని శ్రీధర్‌బాబు కోరారు.సాంకేతిక రంగంలో ఇప్పటికే తన సామర్థ్యాన్ని నిరూపించుకున్న రాష్ట్రాలకు సముచిత ప్రోత్సాహం అందిస్తే కేంద్ర ప్రభుత్వ సెమీకండక్టర్ కార్యక్రమం మరింత విజయవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణాకు ప్రాధాన్యం కల్పించడం ద్వారా ప్రపంచ సెమీకండక్టర్ తయారీ రంగంలో భారత్ అగ్రస్థానానికి చేరాలన్న లక్ష్యం మరింత వేగంగా నెరవేరుతుందని చెప్పారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కారణంగా హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జీసీసీ కేంద్రాల్లో ఒకటిగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్, ఏరోస్పేస్, రక్షణ, ఔషధ పరిశ్ర మలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు (బీఎఫ్ఎస్ఐ), హాస్పిటాలిటీ, బ్యూటీ టెక్నాలజీ తదితర రంగాలకు చెందిన అనేక బహుళజాతి సంస్థలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాయని చెప్పారు. ఇది తెలంగాణ ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థపై అంతర్జాతీయ సంస్థలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులపై రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పెట్టుబడులు పెట్టడం వల్లే ఈ స్థాయి అభివృద్ధి సాధ్యమైందని శ్రీధర్‌బాబు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా చివరి గ్రామం వరకు ఆప్టికల్ ఫైబర్ కనెక్టివిటీ విస్తరించడంతో చిన్న పట్టణాల్లో సైతం డిజిటల్ సదుపాయాలతో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం కలిగిందన్నారు. 21 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే సింగిల్ విండో విధానం తెలంగాణను దేశంలో వ్యాపార నిర్వహణకు అత్యంత అనుకూల రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టిందని చెప్పారు.రానున్న రోజుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలను జీసీసీలు, కృత్రిమ మేధ ఆధా రిత పరిశ్రమలు, అధునాతన తయారీ యూనిట్లకు కేంద్రాలుగా అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందు కోసం కొత్త ప్రోత్సాహకాలు, అత్యుత్తమ మౌలిక వసతులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్య మానవ వనరులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. సెమీకండక్టర్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, ఆవి ష్కరణల రంగాల్లో తెలంగాణ ఇప్పటికే సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఇండియా సెమీ కండక్టర్ మిషన్--2.0లో రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి శ్రీధర్‌బాబు మరోసారి విజ్ఞప్తి చేశారు. "ప్రతిభా వంతమైన మానవ వనరులు, వినూత్న ఆవిష్కరణలకు అనుకూల వాతావరణం, స్థిరమైన పారిశ్రామిక విధానాల కారణంగానే హైదరాబాద్ దేశంలో జీసీసీలకు అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా ఎదిగింది. ఇప్పుడు సెమీ కండక్టర్ తయారీ రంగంలోనూ తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టాల్సిన సమయం వచ్చింది. అది తెలంగాణ అభివృద్ధికి మాత్రమే కాదు, ప్రపంచ సెమీ కండక్టర్ రంగంలో భారత్ లక్ష్యాలను మరింత బలోపేతం చేయడానికి కూడా దోహదపడుతుంది" అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## ఉప్పల్ నారాయణ పాఠశాలలో
# ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు



**వాస్తవం : మేడిపల్లి :** ఉప్పల్ నారాయణ పాఠశాలలో జూలై 25న పేరెంట్స్ డే వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం శ్రీ గోపాలరెడ్డి, ఏజీఎం బాలపర మేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ చౌదరి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రుల కోసం పాఠశాల యాజమాన్యం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక పోటీలు నిర్వహించింది. కార్యక్రమంలో మాట్లాడిన ప్రధానో పాధ్యాయురాలు ప్రవీణ చౌదరి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసానికి కూడా పాఠశాల ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఆటల పోటీలు, ర్యాంప్ వాక్ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన తల్లి దండ్రులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయశాఖాధికారి బాబురావు**



**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తేవడం, పంటల దిగుబడిని పెంచడం లక్ష్యంగా "విత్తన మేళా--2026" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యవసాయశాఖాధికారి బాబురావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్-నినో పరిస్థితుల్లో రైతులు వాతావరణానికి అను గుణంగా పంటల ఎంపికచేసుకుని, వ్యవసాయ శాఖ సూచించిన పంటలకే ప్రాధాన్యత ఇ వ్వాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన విత్తన విక్రయ కేంద్రాల ద్వారా నాణ్య మైన విత్తనాలు కొనుగోలుచేసి సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు సాధించ వచ్చని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మండలాల వారీగా ఏర్పాటు చేసిన విత్తన విక్రయకేంద్రాల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటా యన్నారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పక బిల్లుతీసుకోవాలని, విత్తనాల ప్యాకె ట్‌పై బ్యాచ్ నంబర్, గడువు తేదీ, మొలక శాతం తదితర వివరాలు పరిశీలించాలని సూచించారు.రైతులు తమ ప్రాంతంలోని వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి, స్థానిక పరిస్థితులకు అనువైన పంటలు ఎంపిక చేసుకోవాలని కోరారు. కంది, మిను ము, పెసర, శనగ, జొన్న, సజ్జ, కొర్ర, తదితర పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వం గుర్తింపు పొందిన లైసెన్స్ కలిగిన విక్రయకేంద్రాల నుంచే విత్తనాలు కొను క్కోవాలని, కొనుగోలు అనంతరం బిల్లు భద్రపరచుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించి ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే వెంటనే సమీప వ్యవసా యాధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి రైతు "విత్తనమేళా--2026"ను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించి ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఆకాంక్షించారు.

## అడుప మహేష్ హత్య కేసును

# ఛేదించిన వరంగల్ పోలీసులు

**ఏడుగురు నిందితుల అరెస్ట్..**
**పరారీలో మరో నిందితుడి కోసం గాలింపు**
**ప్రత్యేక బృందాల చాకచక్యంతో కేసు ఛేదన**
**పోలీసు బృందాన్ని అభినందించిన సీపీ ఎన్. శ్వేత**




**వరంగల్, జూలై 26 వాస్తవం :**

వరంగల్ కమిషనరేట్ పరిధిలో సంచలనం రేపిన అడుప మహేష్ హత్య కేసును గీసుగొండ పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఘటనలో ప్రమేయం ఉన్న ఏడుగురు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేసి నిందితులకు న్యాయస్థానం ద్వారా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎనుమాముల ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన వ్యాపారి అడుప మహేష్ (45)పై ప్రధాన నిందితుడు పట్టి కుమారస్వామి అలియాస్ కుమార్ పాత కక్ష పెంచుకున్నా డు. తన రాజకీయ ప్రాధాన్యాన్ని దెబ్బ తీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్నాడనే అనుమానంతో మహేష్‌ను హత్య చేయాలని కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కుట్రలో గంధం నరేష్, జన్ను మధు, పిట్ల శ్రీని వాస్ అలియాస్ బండి శ్రీను, లాసాని రాంసాయి, టోని సంజయ్య, పోతారం శివకుమార్ పాల్గొన్నట్లు గుర్తించారు. మరో నిందితుడు సురేష్ పరారీలో ఉన్న ట్లు తెలిపారు. జూలై 18 రాత్రి పరిమళ కాలనీ రోడ్డు నంబర్--2 వద్ద మహేష్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించగా, తీవ్ర గా యాలతో చికిత్స పొందుతూ జూలై 19న మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఆదేశాల మేరకు మామునూరు ఏసీపీ వెంకటి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో ప్రత్యేక బృం దాలు ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారా లు, సీసీటీవీ ఫుటేజ్, ఇతర కీలక సమాచారాన్ని విశ్లేషించి నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అనం తరం ఏడుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా జ్యుడీషి యల్ రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోందని వెల్లడించారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన మామునూరు ఏసీపీ వెంకట్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధు సూదన్, దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు బాబులాల్, సుబ్బారెడ్డి, దేవేందర్, శ్రీధర్, గీసుగొండ పోలీస్ స్టేషన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీమదేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి చేయూత

**రూ.50,116 విరాళం అందించిన ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబం**
**కృతజ్ఞతలు తెలిపిన రజక సంఘం నాయకులు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామ శ్రీ మదేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఆదివారం రూ.50,116 విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణ పనులకు చేయూతగా అందించిన ఈ విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు స్వీకరించారు. ఆలయ నిర్మాణానికి ఉదారంగా విరాళం అందించిన ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులకు శాత్రాజ్‌పల్లి రజక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబం సేవా భావానికి నిదర్శనమని కొనియాడారు. సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు వనపర్తి గంగయ్య, పొన్నాల మోహన్, మాజీ ఉపసర్పంచ్ చింతలతాడం మల్లయ్య,వనపర్తి మల్లేశం,కొన్నాల రఘుపతి,వనపర్తి జగన్, పొన్నాల మల్లేశం, రజక సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, అడ్వకేట్ గుడిసె సదానందం,మ్యాకల శ్రీనివాస్, రేగుల రాజేశం,నల్ల సతీష్ రెడ్డి, విక్కుర్తి సాయిబాబు, మిట్టపల్లి అనిల్, గుడిసె అనిల్, గుడిసె పురుషోత్తం, బండ మహేందర్, గుడిసె దాసు,బండి అనిల్, నాగి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో వేములవాడ బస్ డిపో నుండి చందుర్తి మండలం ఎన్గల్, బండపల్లి, మరిమడ్ల మీదిగా నిజామాబాద్ జిల్లా సిరికొండ వరకు నూతన బస్ సర్వీస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం ద్వారా రెండు జిల్లాల మధ్య కనెక్టివిటీ పెరిగి రవాణా సౌకర్యం మరింత బలోపేతం కానుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్‌లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రతి ఓటు పటాన్చెరు అభివృద్ధికి పునాది**
**సర్ ప్రక్రియలో పటాన్చెరును రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుదాం**
**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు, జూలై 25(వాస్తవం):**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేయించుకుని.. పటాన్చెరును రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడంలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు, కార్మికులకు ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు ఉండడం అత్యంత అవసరమని అన్నారు. ఓటు ఉన్నప్పుడే ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో పాటు.. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. పటాన్చెరు భవిష్యత్తుకు ప్రతి ఓటు అత్యంత కీలకమని అన్నారు.మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల ప్రజలు జీవనోపాధి నిమిత్తం స్థానికంగా నివసిస్తూ.. ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. వారందరూ విధిగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొనాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కులం, మతం, ప్రాంతం విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అన్ని రాష్ట్రాల ప్రజల పండు గలను, పర్వదినాలను కలిసిమెలిసి నిర్వ హిస్తూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుపుతున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఎస్ఐఆర్ అంశంపై అవగాహన కల్పించారు. ఇటీవల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నాయికోటి రాజును ఎమ్మెల్యే జీఎంఆర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : ఎస్ఐ జగదీశ్వర్**

**వాస్తవం : చిగురుమామిడి:**




మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జగదీశ్వర్ పేర్కొన్నారు.రేకొండలో శనివారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై చిగురుమామిడి ఎస్ఐ జగదీశ్వర్‌తో పాటు పోలీసు సిబ్బంది అర్ధరాత్రి మెరుపు దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు జరిపిన ఈ దాడిలో మొత్తం 12 మంది పేకాటరా యుళ్లను పట్టుకొని అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 26 వేల రూపాయల నగదుతో పాటు జూదానికి ఉపయోగిస్తున్న 11 స్మార్ట్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు పట్ల హర్షం

**ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**వాస్తవం : రుద్రంగి**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం మరింత రూ.99.40 లక్షలు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పెద్ద మనసుతో నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడతలో 50 కోట్లు, 2024లో రెండవ విడతగా 100 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతోనే ఇప్పటివరకు 45 శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నిన్ననే మరో 99. 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జీవో ఇవ్వడం నిజంగా అభినందనీయం.వేములవాడను టెంపుల్ సిటీగా చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది. ఇప్పటికే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, దశలవారీగా నిధులు విడుదల చేస్తున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రతి సామాన్యునికి అందుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అవిలాష్, నాయకులు గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పల్లి గంగాధర్,పుటుకపు మహేష్,గుగ్గిళ్ళ వెంకటేష్, దయ్యాల శ్రీనివాస్, మోతే నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన



**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్‌లో ఆదివారం స్వామి వివేకానంద సేవ ఆర్గనైజేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్,గోవర్ధన్ గౌడ్ పోలీస్ వెంకటరెడ్డి,సురేష్,నవీన్,అబ్దుల్ నాయీమ్,నౌషత్ లు పాల్గొన్నారు.ఇందులో భాగంగా స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదువుకొని వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించిన వారందరూ పాల్గొన్నారు.మనోహరాబాద్ లోని స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదివి ఒక్కరి ఉద్యోగంతో మొదలై ప్రస్తుతం 50 మంది వరకు వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందిన వారు గతంలో గ్రంథాలయంలో చదివిన అనుభవాలను వారు జీవితంలో పడిన కష్టాలు ప్రస్తుతం పొందుతున్నా సంతోషాలను వ్యక్తపరిచారు. గ్రంథా లయం వల్లనే మేము చదువుకుని ఈ స్థాయికి వచ్చామని ఆనందభాష్పాలతో సంతోషం వ్యక్తం చేశారు.మండలంలో సుమారు 50 మంది విద్యార్థులు 17 శాఖలలో గ్రంథాలయం ద్వారా చదువుకొని ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.అలాగే గ్రంథాలయం తరఫున ఉద్యోగులకు,మండలంలోని జర్నలిస్టు మిత్రులందరిని శాలువాలతో సత్కరించి మేమంటూలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హరీష్ గౌడ్,సిరాజుద్దీన్,లావణ్య గౌడ్,ఆయా శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 Editor : MANASANI KRISHNA REDDY

# వేములవాడ కళ్యాణ కట్టలో అక్రమ వసూళ్లు నిజమే..

### ఆలయ అధికారులకు తెలిసే జరుగుతోందా?..


### కే.ఆర్ కథనంతో దిద్దుబాటు చర్యలకు అధికారుల హడావిడి

## కళ్యాణకట్టల్లో భక్తుల నుంచి నగదు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

**వేములవాడ రాజన్న ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కళ్యాణకట్టల్లో భక్తుల నుంచి నగదు వసూళ్లకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి స్పందించారు. గత రెండు మూడు రోజులుగా కళ్యాణ కట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి. బ్రాహ్మణులు భక్తుల వద్ద నుంచి నగదు అడుగుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ప్రచారంలోకి రావడం






వేములవాడ పరిస్థితిపైన ఈనెల 17వ తేదిన వాస్తవం,జనోదయ పత్రికల్లో కథనం ప్రచురితం అయిన తర్వాత ఆలయ అధికారుల్లో చలనం వచ్చింది.

వల్ల దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకుండా నేరుగా దేవస్థానం కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణకట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి. బ్రాహ్మణులను ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఆదివారం కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు డిమాండ్ చేయరాదని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ ఈవోలు జయ కుమారి, నాగుల మహేష్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేందర్, ఆలయ ఉద్యోగులు, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## దిష్టి కుంభం కార్యక్రమంలో ఆది శ్రీనివాస్

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన దిష్టి కుంభం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... దిష్టి కుంభం కార్యక్రమం కేవలం ఆచారం మాత్రమే కాదని, సమాజ మంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలనే సంకల్పానికి ప్రతీక అని అన్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకునే గొప్ప సంప్రదాయమే ఈ కార్యక్రమమని పేర్కొన్నారు. సుమారు 55 సంవత్సరాల క్రితం వెంకమ్మ అనే మహిళ ప్రారంభించిన దిష్టి కుంభం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం నిరంతరాయంగా కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. సమాజ శ్రేయస్సు కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు..వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిలో సుమారు 45 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రహదారి విస్తరణ, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం వంటి పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు. ఆలయ అభివృద్ధికి అదనంగా అవసరమైన రూ.99.40 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మంజూరు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ నిధులతో ఆలయ ప్రాంగణాన్ని విస్తరించి, భవిష్యత్తు తరాలకు అనుగుణంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, అధికారులకు విప్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రాంత ప్రజలందరికీ ఎలాంటి అపశకునాలు, కీడు జరగకుండా, దిష్టి తొలగి సర్వత్రా శుభం కలగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ పోలీసుల కొరడా

**వాస్తవం : హుస్నాబాద్ :**

అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్న బెల్టు షాపు నిర్వాహకులపై ఎక్సైజ్ పోలీసులు కొరడా ఝులుపించారు. అక్కన్నపేట మండలంలోని కట్కూర్, చాపగాని తండాలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో పాఠశాలకు సమీపంలో ఉన్న శ్రీనివాస కిరాణా షాపులో అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్న బానోతు ఉమా అనే మహిళ వద్ద నుండి 6 లీటర్ల బీరు 3.7 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే చాపగాని తండాలో తనిఖీలు నిర్వహించి గుగులోతు కొమురయ్య వద్ద నుండి 5 లీటర్ల బీరు,3.6 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా మద్యం అమ్మినా, విక్రయించినా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని, కఠిన చర్యలు తీసుకోబడతాయని, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సవాల్ ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్, హెడ్ కానిస్టేబుల్ కొండలరావు, కానిస్టేబుళ్లు సంపత్, శైలజలు ఉన్నారు.



## విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఏఓ పూర్ణిమ**

**జూలై 27 నుంచి 29 వరకు**

**కాటారం రైతు వేదికలో విత్తన మేళా**

**వాస్తవం- కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు కాటారం రైతు వేదికలో జూలై 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు కేవలం వరి సాగుపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో అధిక దిగుబడి, మంచి లాభాలు ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ పంటలు దోహదపడతాయని పేర్కొన్నారు. విత్తన మేళాలో కంది, పెసర, మినుము, మొక్కజొన్నతో పాటు వివిధ రకాల కూరగాయల నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో పాటు తక్కువ నీటి యాజమాన్య పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ నిపుణులు సలహాలు, సూచనలు అందిస్తారని చెప్పారు. మండల రైతులందరూ జూలై 27 నుంచి 29 వరకు జరిగే విత్తన మేళాకు హాజరై నాణ్యమైన విత్తనాలు పొందడంతో పాటు నిపుణుల సూచనలను పాటించాలన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే.



**వాస్తవం : జూబ్లీహిల్స్**

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహ్మత్‌నగర్ మస్జిద్ గడ్డలోని జమా మజీద్ మహమ్మదీయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని రక్తదానం చేశారు.. వారికి ఎమ్మెల్యే సర్టిఫికెట్లను అందజేసి అభినందనలు తెలిపారు..కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మనోజ్ , మజీద్ ప్రధాన నిర్వాహకులు ఎం.ఏ. మన్నాన్ ఖాద్రి చిష్టీ గారు, అబ్దుల్ ఆదిల్.. అంజద్ భాయ్.. హర్షద్ భాయ్, నజర్ భాయ్, యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, యువత పాల్గొన్నారు.

### జిల్లాలో 27 నుంచి 29 వరకు 12 రైతు వేదికల్లో

## విత్తన మేళాలు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**వాస్తవం : భూపాలపల్లి**

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలోని 12 రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడమే విత్తన మేళా ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. "తక్కువ నీరు -- ఎక్కువ లాభం" అనే లక్ష్యంతో రైతులు సంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఇలా చేస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టాలను తగ్గించుకుని ఆర్థికంగా లాభపడే అవకాశం ఉంటుందని చెప్పారు.వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు తగిన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో విత్తన మేళాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులందరూ తేదీలను గుర్తుంచుకుని సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.

## హన్మకొండ జిల్లా డీసీసీ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యుడిగా గోలి రాజేశ్వర్‌రావు నియామకం

**ఎల్కతుర్తి మండలంలో కాంగ్రెస్ శ్రేణుల హర్షాతిరేకాలు**

**అధిష్ఠానానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాజేశ్వర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు**



**వాస్తవం : ఎల్కతుర్తి**

హన్మకొండ జిల్లా డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యుడిగా ఎల్కతుర్తికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్, గోలి రాజేశ్వర్‌రావు నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల ఎల్కతుర్తి మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... దాదాపు 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన గోలి రాజేశ్వర్‌రావు పార్టీ బలోపేతానికి అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. చిన్నా-పెద్దా అనే తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగే నాయకుడిగా ఆయనకు నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గతంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా, పరకాల నియోజకవర్గ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతను అప్పగించడం ఎల్కతుర్తి మండలానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాం రెడ్డి, పీసీసీ సభ్యులు అశోక్ రెడ్డిలకు గోలి రాజేశ్వర్‌రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రాజేశ్వర్‌రావు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.



# విపక్షాలు చేయలేని పనిని

# ఈ దేశ యువత సాధించి ప్రత్యామ్నాయం చూపించింది



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

భారత ప్రజాస్వామ్యంలో గత దశాబ్దానికి పైగా ఒక ప్రశ్న తరచుగా వినిపిస్తూ వచ్చింది. బలమైన మెజారిటీతో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎదుర్కొనే రాజకీయ ప్రత్యామ్నాయం ఎందుకు రూపుదిద్దుకోలేకపోతోంది? ఎన్నికల సమయంలో విపక్షాలు కలవడం, ఎన్నికలు ముగిసిన తర్వాత విడిపోవడం, ఒకే సమస్యపై ఒకే స్వరంతో మాట్లాడలేక పోవడం, ప్రజలకు స్పష్టమైన ప్రత్యామ్నాయ విధానాలను చూపించడంలో విఫలమవడం వంటి కారణాలను అనేక రాజకీయ విశ్లేషకులు పదేపదే ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, రచయితలు, కళాకారులు, పౌర సమాజానికి చెందిన వ్యక్తులు ముందుకు వచ్చి శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచిన ఉద్యమాలు భారత ప్రజాస్వామ్యంలో ఒక కొత్త చర్చకు నాంది పలికాయి. ఈ ఉద్యమాల గురించి వచ్చిన అభిప్రాయాలు ఒక్కలా లేకపోయినా, ప్రజాస్వామ్యంలో యువత పాత్ర ఎంత కీలకమో మరోసారి గుర్తు చేశాయి.

అనేక పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, ఈ ఉద్యమాల ప్రత్యేకత నాయకత్వంలో కాకుండా లక్ష్యంలో ఉంది. కోట్ల రూపాయల ఆర్థిక బలం లేకుండా, సంప్రదాయ రాజకీయ పార్టీ నిర్మాణం లేకుండా, అధికార యంత్రాంగం సహకారం లేకుండా, సామాజిక మాధ్యమాలు, స్వచ్ఛంద సేవ, పరస్పర విశ్వాసం, క్రమశిక్షణ ఆధారంగా యువత ఒక జాతీయ చర్చను సృష్టించగలిగింది. ఇదే అంశాన్ని కొందరు "కొత్త తరం పౌర రాజకీయాల ఆరంభం"గా అభివర్ణించారు. రాజకీయ నాయకుల కన్నా సాధారణ విద్యార్థుల సెల్ ఫోన్ వీడియో రికార్డులు ఎక్కువ మందికి సోషల్ మీడియాలో చేరిన కాలంలో సమాచార ప్రజాస్వామ్యం ఎంత శక్తివంతంగా మారిందో ఈ పరిణామాలు స్పష్టం చేశాయి.

సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష, విద్యా విధానాలు, ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలపై జరిగిన చర్చలకు కొత్త ఊపునిచ్చింది. ఆయనతో పాటు షబానా ఆజ్మీ, ప్రకాశ్ రాజ్, ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ తదితరులు వివిధ సందర్భాల్లో ప్రజాస్వామ్య సంభాషణ, శాంతియుత నిరసనల అవసరాన్ని నొక్కిచెప్పారు. వారి అభిప్రాయాలతో అందరూ ఏకీభవించకపోయినా, భిన్నాభిప్రాయాలను వినగలగడం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అవసరమనే సందేశం విస్తృతంగా చర్చకు వచ్చింది.

ఈ ఉద్యమాల గురించి వచ్చిన ప్రధాన వ్యాఖ్య ఏమిటంటే, ఇవి కేవలం రాజకీయ అధికార మార్పు కోసం కాకుండా, విధానాలపై ప్రశ్నలు అడిగే హక్కు కోసం జరిగాయని మద్దతుదారులు వాదించారు. విమర్శకులు మాత్రం ఇటువంటి ఉద్యమాలు కూడా రాజకీయ ప్రభావాలకు అతీతం కావని అభిప్రాయపడ్డారు. ఈ రెండు దృక్కోణాల మధ్య ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపించింది. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు; ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత; ప్రశ్నించే విధానం రాజ్యాంగ బద్ధంగా ఉండడం పౌరుల బాధ్యత.

ఈ ఉద్యమాల్లో అత్యంత విశేషంగా కనిపించిన అంశం క్రమశిక్షణ. సామాజిక మాధ్యమాల్లో అనేక వీడియోలు, చిత్రాలు, ప్రత్యక్ష ప్రసారాలు వైరల్ అయ్యాయి. వాటిలో శాంతియుత నిరసనలు, పాటలు, చర్చలు, రాజ్యాంగ పఠనం, జాతీయ పతాకంతో నిర్వహించిన కార్యక్రమాలు అనేక మందిని ఆకట్టుకున్నాయి. మరోవైపు కొన్ని చోట్ల పోలీసులు తీసుకున్న చర్యలపై ప్రశ్నలు కూడా లేవనెత్తబడ్డాయి. మద్దతుదారులు వాటిని అధిక బలప్రయోగంగా అభివర్ణించగా, ప్రభుత్వ వర్గాలు చట్టం-వ్యవస్థ పరిరక్షణ కోణాన్ని ప్రస్తావించాయి. ఈ భిన్న వాదనల మధ్య స్వతంత్ర దర్యాప్తు, పారదర్శక సమాచారం, న్యాయపరమైన సమీక్ష అవసరమనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది.

ఈ ఉద్యమాలు మరో ముఖ్యమైన అంశాన్ని వెలుగులోకి తెచ్చాయి. ఒకప్పుడు ప్రధాన మీడియా మాత్రమే ప్రజాభిప్రాయాన్ని నిర్మించేది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. యూట్యూబ్ వేదికలు, స్వతంత్ర డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాలు, పౌర జర్నలిజం సమాచార ప్రవాహాన్ని వికేంద్రీకరించాయి. సంప్రదాయ మీడియా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని భావించిన అనేక మంది యువత తమ కథనాలను తామే ప్రపంచానికి చేరవేశారు. ఇదే కారణంగా విదేశీ మీడియా సంస్థలు కూడా కొన్ని అంశాలపై దృష్టి సారించాయి. అయితే విదేశీ మీడియా కథనాలను కూడా విమర్శనాత్మక దృష్టితో చదవాల్సిన అవసరం ఉందని మీడియా పరిశోధకులు గుర్తు చేస్తున్నారు. ఏ మూలమైనా పరిపూర్ణం కాదు; వాస్తవ నిర్ధారణ ఎల్లప్పుడూ అవసరం.

ఈ ఉద్యమాలు భారత ప్రతిపక్షాలకు కూడా ఒక పాఠం నేర్పాయి. ప్రజలు కేవలం అధికార వ్యతిరేక నినాదాలు వినాలనుకోవడం లేదు. సమస్యకు పరిష్కారం ఏమిటి? ప్రత్యామ్నాయ విధానం ఏమిటి? ఆర్థిక, విద్యా, ఉపాధి, వ్యవసాయ, సామాజిక న్యాయం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు కోరుతున్నారు. ఐక్యత అంటే ఎన్నికల పొత్తు మాత్రమే కాదు; ఉమ్మడి విలువలు, ఉమ్మడి కార్యాచరణ, ప్రజలతో నిరంతర సంబంధం కూడా. ఈ విషయంలో యువత అనుసరించిన సమన్వయ పద్ధతిని రాజకీయ పార్టీలు కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది.

కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ పరిణామాలు కొన్ని విలువైన సందేశాలు ఇస్తున్నాయి. మెజారిటీ ప్రజాస్వామ్యానికి బలం. కానీ ప్రజల విశ్వాసమే ప్రజాస్వామ్యానికి ప్రాణం. విమర్శలను దేశద్రోహంగా లేదా రాజకీయ కుట్రగా మాత్రమే చూడకుండా, అందులోని ప్రజా ఆందోళనలను కూడా గుర్తించడం పరిపక్వ ప్రజాస్వామ్య లక్షణం. ముఖ్యంగా విద్య, ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన విధానాలపై నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థి సంఘాలు, విశ్వవిద్యాలయాలు, ఉపాధ్యాయులు, నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వాలతో విస్తృత సంప్రదింపులు జరగాలి. సంభాషణ విఫలమైన చోటే ఘర్షణకు అవకాశం పెరుగుతుంది.



ప్రతిపక్షాలు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అధికార పక్షాన్ని విమర్శించడం మాత్రమే ప్రత్యామ్నాయ రాజకీయాలు కావు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలంటే పారదర్శకత, విశ్వసనీయత, అంతర్గత ప్రజాస్వామ్యం, యువ నాయకత్వానికి అవకాశం, విధానపరమైన స్పష్టత అవసరం. యువతను కేవలం ఎన్నికల సమయంలో ఓటర్లుగా కాకుండా, విధాన రూపకల్పనలో భాగస్వాములుగా చూడాలి.

ఈ దేశ యువతకు చెప్పాల్సిన సందేశం మరింత ముఖ్యమైనది. ఉద్యమం అనేది ఒక రోజు జరిగే కార్యక్రమం కాదు; అది ఒక పౌర సంస్కృతి. కోపం కంటే అవగాహన గొప్పది. వైరల్ పోస్టు కంటే వాస్తవం గొప్పది. నినాదం కంటే అధ్యయనం గొప్పది. ఏ సిద్ధాంతాన్నీ ప్రశ్నించకుండా అనుసరించడం ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. అదే విధంగా ప్రతి విషయాన్నీ కుట్రగా భావించడం కూడా సమాజాన్ని విభజిస్తుంది. కాబట్టి యువత రాజ్యాంగాన్ని చదవాలి, చట్టాలను అర్థం చేసుకోవాలి, విధానాలను పరిశీలించాలి, గణాంకాలను అధ్యయనం చేయాలి, భిన్నాభిప్రాయాలను గౌరవించాలి. ఇదే నిజమైన ప్రజాస్వామ్య పౌరసత్వం.

సామాజిక మాధ్యమాల వినియోగంలో కూడా బాధ్యత అవసరం. తప్పుడు వార్తలు, కృత్రిమ చిత్రాలు, ద్వేష ప్రసంగం, వ్యక్తిగత దూషణలు చివరికి ఉద్యమానికే నష్టం చేస్తాయి. నిజాన్ని బలంగా చెప్పడానికి అబద్ధం అవసరం లేదు. ప్రజల విశ్వాసం కోల్పోయిన ఉద్యమం ఎంత పెద్దదైనా నిలబడదు. కానీ నైతిక బలం ఉన్న ఉద్యమాన్ని పూర్తిగా విస్మరించడం కూడా ఏ ప్రభుత్వానికీ సులభం కాదు. చరిత్ర ఇదే విషయాన్ని అనేకసార్లు నిరూపించింది.

భారత ప్రజాస్వామ్య చరిత్రను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి అవినీతి వ్యతిరేక ఉద్యమాల వరకు, సమాచార హక్కు కోసం జరిగిన పోరాటం నుంచి పర్యావరణ ఉద్యమాల వరకు---ప్రజల సంఘటిత స్వరం ఎన్నో విధాన మార్పులకు దోహదపడింది. ప్రతి ఉద్యమం పూర్తిగా విజయవంతమైందని చెప్పలేం. ప్రతి ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా తప్పు అని కూడా చెప్పలేం. కానీ ప్రజల స్వరం వినిపించడం, ప్రభుత్వం స్పందించడం, న్యాయవ్యవస్థ పర్యవేక్షించడం, మీడియా ప్రశ్నించడం---ఇవే ప్రజాస్వామ్య చక్రాన్ని ముందుకు నడిపించే శక్తులు.

చివరికి ఈ పరిణామాలు మనందరికీ ఒక విలువైన సందేశాన్ని అందిస్తున్నాయి. భారత భవిష్యత్తును కేవలం రాజకీయ పార్టీలు మాత్రమే నిర్మించవు. చైతన్యవంతమైన విద్యార్థులు, బాధ్యతగల యువత, నిజాయితీగల ఉపాధ్యాయులు, స్వతంత్ర మీడియా, శాస్త్రీయ దృక్పథం కలిగిన పౌరులు, విమర్శలను వినగలిగే ప్రభుత్వాలు కలిసి నిర్మిస్తాయి. యువత ఏ రాజకీయ పార్టీకి ప్రత్యామ్నాయం కావాల్సిన అవసరం లేదు; కానీ ప్రజాస్వామ్యానికి నైతిక దిక్సూచి మాత్రం కావచ్చు. అదే ఈ కాలం మనకు నేర్పుతున్న అత్యంత గొప్ప పాఠం. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలతో ముగిసే వ్యవస్థ కాదు; ప్రతి తరం తన బాధ్యతను గుర్తించి, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ముందుకు వచ్చే నిరంతర ప్రక్రియ. ఆ ప్రక్రియలో భారత యువత శాంతి, క్రమశిక్షణ, ఐక్యత, బాధ్యతతో ముందుకు సాగితే అది ఏ ప్రభుత్వానికైనా, ఏ ప్రతిపక్షానికైనా, మొత్తం దేశానికే ఒక సానుకూల దిశను చూపించే శక్తిగా నిలుస్తుంది.

## అవయవదాన అవేర్‌నెస్ కమిటీ ఏర్పాటు

**మండల అధ్యక్షుడిగా ఆత్మకూరి కుమార్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక**

**వాస్తవం -కాటారం**



ఐ ఆర్గాన్, బాడీ డొనేషన్ అవేర్‌నెస్ అసోసియేషన్ కాటారం మండల కమిటీని ఏర్పా టు చేసి, అధ్యక్షుడిగా ఆత్మకూరి కుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కడారి విక్రమ్, కార్యదర్శిగా గంట దేవదాస్, సలహాదారుగా కొండగోర్ల రామనారాయణతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా ఆత్మకూరి కుమార్ మాట్లాడుతూ- అవయవ దానం, శరీర దానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు. మరణానంతరం అవయవాలను దానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, శరీర దానం వైద్య విద్య, పరిశోధ నలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లా చైర్మన్ చంద్రమౌళి మాట్లాడుతూ, అ వయవాల కొరతతో పలువురు రోగులు మార్పిడి కోసం ఎదురుచూ స్తున్నారని, ప్రతి కుటుంబం అవయవ దానం, శరీర దానం ప్రాముఖ్యతను గుర్తించి ఈ మహోన్నత సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఆగస్టు 3న అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే వర్క్‌షాప్‌లో ప్రజలు పాల్గొని వి జయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య పాల్గొని నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు.

## ఐటీ ప్రొఫెషనల్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న నవీన్ పటేల్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఫౌండింగ్ మెంబర్స్ రజనీకాంత్ సంఘానీ, ప్రవీణ్ ఆనంద పల్లి, అధ్యక్షులు వంశీ దామెర ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఐటీ ప్రొఫెషనల్స్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ఆదివారం హాజరయ్యారు తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్..జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్ గూడా డివిజన్ నివాసి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు ఐటి ప్రొఫెషనల్స్‌ని ఒక తాటిపై తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నటువంటి అసోసియేషన్ సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు పేరుక రమేష్, వాసాల రాజు, ఏవి ప్రమోద్, యుగంధర్, సురేందర్ క్రాంతి, యశ్వంత్, పాల్గొన్నారు.

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్.. మళ్లీ అగ్రస్థానంలో భారత్




**ఢిల్లీ:** ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ జాబితాలో భారత జట్టు తిరిగి అగ్రస్థానానికి చేరుకుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ సిరీస్ వరుస పరాజయాల తర్వాత టీమిండియా రెండో స్థానానికి పడిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో భారత జట్టు జింబాబ్వేపై సిరీస్ కైవసం చేసుకుంది. రెండో టీ20లో జింబాబ్వేపై 90 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించిన తర్వాత తిరిగి ఫస్ట్ ప్లేస్ దక్కించుకుంది. టీమిండియా టాప్ ప్లేస్‌కు చేరుకున్నప్పటికీ ఇంగ్లండ్ కూడా 268 పాయింట్లతోనే కొనసాగుతుండటం విశేషం. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ అయ్యాక టీమిండియాకు ఇదే తొలి సిరీస్ విజయం. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో బ్యాట్‌తోనూ, బంతితోనూ ప్లేయర్లు అదరగొట్టారు. 219 పరుగులు చేసి ప్రత్యర్థి ముందు భారీ టార్గెట్ పెట్టారు. ఛేదనలో ఆతిథ్య జట్టు జింబాబ్వేను 129 పరుగులకే ఆలౌట్ చేశారు. దీంతో భారత్ 90 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. 'ఈ విజయంతో చాలా సంతోషంగా ఉంది. ప్రతి విభాగంలోనూ మా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన చేశారు. ముఖ్యంగా బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్, తిలక్ వర్మ అద్భుతంగా ఆడారు. వారు ఆడిన కొన్ని షాట్లు నిజంగా కనుల విందుగా నిలిచాయి. మొదట 180 నుంచి 200 పరుగులు చేస్తే సరిపోతుందని అనుకున్నాం. కానీ 220 పరుగుల వరకు చేరడం అదనపు బోనస్‌లా మారింది. ఇక బౌలర్లు కూడా ఎప్పటిలాగే అద్భుతంగా బౌలింగ్ చేసి సరైన లైన్, లెంగ్త్‌తో ప్రత్యర్థిని 130 పరుగుల లోపే ఆలౌట్ చేశారు. ఇదొక పూర్తి స్థాయి జట్టు విజయం' అని అయ్యర్ పేర్కొన్నాడు.

## టోల్ వసూళ్లు.. సౌకర్యాలు ఎక్కడ?

**మేడిపల్లి టోల్‌లో కనీస వసతులు లేవని జేఏసీ ఆరోపణ**

**వాస్తవం -కాటారం**

కాటారం మండలంలోని మేడిపల్లి టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ టోల్ ప్లాజాలో ఉచిత మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, ప్రథమ చికిత్స కేంద్రం వంటి ప్రాథమిక వసతులు అందుబాటులో లేవని పేర్కొన్నారు. దీంతో మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టోల్ ప్లాజా పరిసరాల్లో రహదారిపై గుంతలు ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో టోల్ రుసుములు వసూలు చేయడం సమంజసం కాదని ఆరోపించారు. ఎన్‌హెచ్ఏఐ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు రహదారి గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు, టోల్ ప్లాజా నిర్వాహకులు ఈ ఆరోపణలపై స్పందించాల్సి ఉంది. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వాహనదారులతో కలిసి



మేడిపల్లి టోల్ ప్లాజా వద్ద ఆందోళన చేపడతామని పీక కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కో-కన్వీనర్ బాపు పాల్గొన్నారు.